566) శంకరాభరణం

ప॥ నీడల చూపులు నీకేలే యీ-। వాడక వాడెడి వడ నీకేలె ॥

చ॥ నిలువుల నటనలు నీకేలే యీ। నిలుగుల నడపులు నీకేలే।
నెలవుల కరగులు నీకేలే యీ। కులికెటి నునుసిగ్గులు నీకేలే ॥

చ॥ నెఱుల చెదురులివి నీకేలే యీ। నెఱవగు చదురులు నీకేలే।
నెఱతనపు సరులు నీకేలే యిదె। చెఱగున మూసెదు చెలి నీకేలే ॥

చ॥ నిక్కపు బోకులు నీకేలే యిదె। నిక్కలగంటివి నీకేలే।
నిక్కితి వోరపుల నీకేలే యిదె। దక్కె వేంకటోత్తముడు నీకేలే ॥